# ఉదరపోషణార్థం

శ్రీమతి అరుంధతి

బోంయ్యి బోంయ్యి మని శబ్దం చేస్తూ వాకిట్లో మోటారు హారన్ వినపడింది. వెనకింటి వసారాలో కూరగాయలు తరుగుతూన్న మాణిక్యమ్మ కోడలు నుద్దేశించి "చూడమ్మా రుక్మిణీ వాకిట్లో మోటారాగినట్లుంది. డాక్టరు గారింటికో మనయింటికో ఎవరో వచ్చి వుంటారు." అని అంది. పిల్లలకు తలలు దువ్వుతున్న కోడలు రుక్మిణమ్మ అత్తగారి మాట విని బయటకు వెళ్లి చూచి మోటారులో వచ్చినవారిని అహ్వానించి డ్రాయింగు రూములో కూర్చోబెట్టి అత్తగారిదగ్గరకు వచ్చి "వీణాదేవి, రామానుజరావుగారు వచ్చారు. డ్రాయింగురూములో కూర్చోబెట్టాను. మీరు ఏంచేస్తున్నారని వాళ్లు అడుగుతూన్నారు" అని రుక్మిణి చెప్పింది.

"ఓహో వాళ్లా! సరే! నేను వెళ్తున్నాను. కాని, వాళ్లకు ఏమైనా చేస్తావు కదూ!" అని తరుగుతూన్న కూరలు పక్కకుపెట్టి కత్తిపీట గోడకు చేరేసి పైటకొంగు సర్దుకుంటూ మాణిక్యమ్మ డ్రాయింగురూములోకి వెళ్లింది. మాణిక్యమ్మను చూడగానే వారిద్దరూ లేచి ఆమెకు 'నమస్తే' చెప్పారు.

"ఏమమ్మా, వీణా, ఈమధ్య ఎక్కడా రావడమే లేదు. నేను వద్దామంటే నాకూ తీరుబాటు అవడంలేదు. ఇంట్లో ఓపలేని పిల్ల, మీవదిన బొత్తిగా నీరసంగా వుంటోంది. దాన్ని వదిలిపెట్టి రాలేక రావడంలేదు. అల్లుడుగారు కూడా రావడం మానేసినారు." అని మాణిక్యమ్మ వారిని పలకరించింది.

"నేను ఈమధ్య వూరిలో లేను, పిన్నీ. మరి మీ అల్లుడుగారి సంగతి నీకు తెలిసినదేకదా!"

వీణా మాణిక్యమ్మకు కూతురువరస అవుతుంది. ఆమె చాలరోజులవరకు పెండ్లి చేసుకోలేదు. దేశసేవ చేయాలనీ, పెళ్లి చేసుకుంటే పిల్లల జంజాటంలో పడి ఏపని చేయుటకు వీలుకాదనీ, పెళ్ళిచేసుకోమని ఎవరెంత చెప్పినా వినలేదు. 'కల్యాణం వచ్చినా కక్కు వచ్చినా ఆగ దంటారు.' ఆప్రకారం కల్యాణకాలం కలసి వచ్చుటచే పెద్దవాళ్లుచెప్పినమాట విని తన ముప్ఫయ్యో ఏట రామానుజరావనే బిజినెస్‌మాన్‌ని పెళ్లాడింది.

కొంతసేపు ఆమాటా ఈమాటా మాట్లాడినతరువాత రామానుజరావు, "నేను ఇప్పుడే ఒక గంటలో వస్తాను. నీవు అత్తగారితో మాట్లాడుతూ వుండు," అని భార్యకు చెప్పి లేవపోయాడు. ఇంతలో రుక్మిణి టీ, బిస్కట్లు, అరటిపళ్లు ట్రేలో పెట్టి తీసుకువచ్చింది.

"టీ తీసుకుని మరీ వెళ్లండి," అని మాణిక్యమ్మ రామానుజరావుతో అంది.

"ఇప్పుడే ముగ్గురి ఇళ్లల్లో కాఫీ, టీ తీసుకుని వచ్చాము. మా చెల్లెలు ఎందు కింత శ్రమ తీసుకున్నారు?" అని రామానుజరావు అన్నాడు.

"అయ్యో ఎంత మాటన్నారు? మాకు శ్రమ ఏమిటి? మా దేశాచారం ఇది. ఇంటికి ఎవరు వచ్చినా ఏమన్నా ఇవ్వనిదే పంపడం మా పద్ధతి కాదు. మీరు పుచ్చుకు తీరవలసినదే. అదీగాక మా పనివాడు ఎవరన్నా ఇంటికి వచ్చారనేసరికి కెటలులో నీళ్లు పెట్టి 'టీ' కి అన్నీ సిద్ధంచేస్తాడు. అందునించి మాకేమీ శ్రమ లేదు. చల్లారిపోతూంది టీ పుచ్చుకోండి," అని మాణిక్యమ్మ అంది.

"మా పిన్ని అంటే ఏమిటనుకున్నారు? ఆమె చెప్పిన మాటకు తిరుగు లేదు. చల్లారిపోతూంది తొరగా కానియ్యండి. మనం ఎక్కడైనా తప్పించుకోగలం కాని మా పిన్నిమాట తీసేయలేము."అని వీణా అంది.

"సరే నీవూ ఆమె పక్షంగానే మాట్లాడుతున్నావా? ఎంతయినా ఆడవాళ్లకు పుట్టింటి మమకారం హెచ్చు," అని రామానుజరావు వేడివేడి టీ మాత్రం తీసుకుని రుక్మిణి కట్టితెచ్చిన పాన్ వీణా ఇవ్వగా పుచ్చుకుని 'ఇక నేను వెళ్లివస్తాను' అని చెప్పి వెళ్లిపోబోగా "కొంచెం తొరగామాత్రం రండేం" అని వీణా పెనిమిటిని హెచ్చరించింది.

"ఆహా, నేను తొందరగా వస్తానులే. నీవుమాత్రం ఎక్కడికీ చక్కర్ కొట్టకు నేను వచ్చి వెతుక్కోలేను." అనేసి మోటారులో వెళ్లిపోయాడు.

రామానుజరావు మొదట్లో ఏవేవో ఉద్యోగాలు వెలగబెట్టేడో కాని వీణా పెళ్లినాటికి కొంత పెట్టుబడిమీద బిజినెస్ ఆరంభించాడు. మనిషి నలుపైనా మంచి లక్షణంగా వుంటాడు. మనిషిలో మంచి 'పెర్సనాలిటీ' వుంది. ఎవరినైనా ఇట్టే ఆకర్షిస్తాడు. ఎప్పుడు చూచినా ఎక్కువ విలువగల సూట్లను వేసుకుంటూ టేక్సీ కార్లలో తిరుగుతూంటాడు. వుండేటందుకు రెండు నూర్లు కిరాయికి ఒక పెద్ద ఇల్లు తీసుకున్నాడు. దానిని దేవేంద్ర భవనంలాగ అలంకరించాడు. వాకిట్లో ఆఫీసు చప్రాసీ దుస్తులతో ఒక దర్వాను, ఇంట్లో భార్యకు కావలసిన ఉపచారాలు చెయ్యడానికి ఒక ఆయాను పెట్టేడు. వ్యవహారం అంతా చాలా డాబు దర్పంగా వుంది. చూచే వాళ్లకు ఏ లక్షాధికారో అన్నట్లుంది సంగతి. ఎంత రాబడి వుందో దేమునికే తెలియాలి, లోగుట్టు పెరుమాళ్లు కెరుక అన్నట్లు.

కొంచెంసేపటికి రామానుజరావు వచ్చేడు. అతన్ని చూచి వీణా లేచి "అబ్బ చాలా తొరగా వచ్చేరే! మీ కోసరం చూచి చూచి మా పిన్ని బలవంతం చేస్తే నేను ఇప్పుడే భోజనం చేసేను. గడప దాటితే ఇంటిధ్యాస వుండదు కాబోలు. ఏమి స్నేహితులో, ఏమి పనో లంకంత ఇల్లు పిన్నీ. అందులో ఇల్లు తొరగా చేరుకుందాము, పెళ్లాం ఒకతె ఇంట్లో వుంది, భయపడుతుందేమో! అన్న మాట లేదు. రాత్రి పదకొండు గంటలదాకా బిక్కు బిక్కు మంటూ నేనొకతెని కూచోవాలి," అని అంది.

"అందుకనేగా రాణీగారికి ఒక ఆయాను, దర్వాన్ను ఏర్పాటుచేసింది? ఇంట్లో హమేశా నీ కెదురుగా కూర్చుంటే చేసే బిజినెస్ ఎట్లా సాగుతుంది?"

"బిజినెస్ అంటే జ్ఞాపకం వచ్చింది. మా వదినెకు ఒక డ్రెస్సింగ్ టేబిలు కావాలట. ఈ మారు ఆక్షనులో కొనిపెట్టుతారా?"

**కుష్ఠు ★ బొల్లి**

వగైరా మేహపుచ్చులు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.



"మూడాలి. మనం ఇంక ఇంటికి వెళ్లదామా? రెండుఘంటలు కొవస్తూంది. చద్దికూడు తిన్నమ్మ మొగుడాకలి ఎరుగదుట అలాగుంది నీపని"

"మీరు కూడా భోజనం చేసే వెళ్ళాలి," అంది మాణిక్యమ్మ.

"దానికేమి? ఇంకోకసారి వస్తాము. రెండుఘంటలకు ఒకర్ని మాఇంటికి రమ్మని చెప్పాను. అతను వచ్చివుంటాడు. అందునించి వెళ్లుతాము."

రుక్మిణి తెచ్చి ఇచ్చిన పండ్లు తాంబూలం తీసుకుని వీణాదేవి రామానుజరావుగార్లు మోటారెక్కి చక్కాపోయారు.

"మా వీనా బంగారపు పువ్వులు పూజ చేసింది. అలక్ష్యంగా పెళ్లిచేసుకున్నా నిధినిక్షేపంలాంటి మొగుడు దొరికాడు. పండువంటి కాపురం. ఇక కడుపు ఫలించాలి." అని సంతోషిస్తూ మాణిక్యమ్మ లోపలికి వెళ్లిపోయింది.

అప్పుడే స్కూలునుంచి వచ్చిన మనుమరాల్ని ముద్దులాడుకుంటూ మాణిక్యమ్మ వీధివసారాలో కూర్చుంది. ప్రక్కని చాపమీద ఇన్ని పూలు పోసుకుని రుక్మిణి పువ్వులు కట్టుతోంది. ఇద్దరు పిల్లలూ డ్రెస్సెయి అక్క వస్తే పార్కుకి వెళ్లాని ఎదురు చూస్తూన్నారు.

"విజయా, తొందరగా వెళ్లి కాళ్లు చేతలు ముఖం కడుక్కుని రామ్మా, చూడు, చెల్లెలు తమ్ముడుకూడా బట్టలు వేసుకుని నీకోసరం ఎదురు చూస్తూన్నారు," అని రుక్మిణి కూతుర్ని తొందర చేసింది.

"పోతున్నానమ్మా. ఏం తొందర చేస్తావు? నాన్నమ్మా, నాకేమన్నా పెట్టవూ?"

"అలాగే, ముందు కాళ్లుచేతులు కడుక్కునిరా," అని మాణిక్యమ్మ తేచి వెళ్లి మనుమరాలికి ఫలహారం పెట్టి తీసుకొచ్చింది.

తల్లి జడవేసి, పువ్వులు పెట్టి, బట్టలు వేసి, పిల్లలు ముగ్గుర్ని షికారు పంపించి 'అమ్మయ్య'అని నిట్టూర్చింది.

మాణిక్యమ్మ కొడుకు వేణుగోపాలరావు P. W. D. ఇంజనీయరు. నెలకు ఇరవై రోజులు సర్కీటులోనే వుంటాడు. ఇంట్లో పెద్ద తలకాయ తల్లి వుండడంచేత నిశ్చింతగా ఇంటిపూచీ లేకుండా తన ఆఫీసు పని, సర్కీట్లు చూచుకుంటూంటాడు. మాణిక్యమ్మ కోడలు చాలా అన్యోన్యంగా తల్లీ, పిల్లలులాగ వుంటారు. మాణిక్యమ్మ కోడలిని అడగనిదే ఏపనీ చెయ్యదు. రుక్మిణి కూడా అత్తగారు చెప్పినదానికి అడ్డు చెప్పదు. అందునించి వాళ్ల సంసారం అతి గుట్టుగా ఆదర్శప్రాయంగా కడచిపోతూంది. మాకోడలులాంటి గుణవంతురాలు లేదని అత్తగారు. మాఅత్తగారులాంటి పు[illegible]మురాలు లేదని కోడలు ఒకరి పరోక్షంలో ఒకరు చెప్పుకుంటూంటారు.

'ప్రొద్దుపోయింది' అని లోపలికి వెళ్ళిపోతూన్న అత్తా కోడళ్లకు సిమెంటురంగు మోటారు రావడం కనిపించింది. "డాక్టరు గారింటికి కాబోలు. బాబు పూరిలో లేనప్పుడు ఆ టైములో మనయింటికి ఎవరు వస్తారు?" అనుకుంటూ మాణిక్యమ్మ ఒక అడుగు లోపలికి పెట్టింది.

"మనయింటికే ఎవరో వస్తూన్నారు. మన రామానుజరావు అన్నయ్యగారులా వున్నాడు. ఆఁ, అదిగో ఆయనే కుడిచేతిలో సిగరెట్టు ఎడంచేతిలో హేటూను.

క్రొత్తసూటుతో రామానుజరావు తయారు.

"ఓ హో, అల్లుడుగారా? రండి, రండి, ఇప్పుడే మీ మాట మా రుక్మిణి అంటూంది. తన టేబిలుమాట మీకు జ్ఞాపకం వుందో లేదో అని అనుకుంటూంది."

"ఓ అలాగా? నేను టేబిలువిషయం మర్చిపోలేదు. చూస్తూనేవున్నాను. ఇప్పుడే నేను ఫర్నిచరు కార్ఖానాకు వెళ్లి వస్తూన్నాను. అద్దంతోసహా వున్న రోజువుడ్డు డ్రెస్సింగ్ టేబిలు అమ్మకానికి తయారుగా వుంది. రెండు పెద్ద డ్రాయర్లు, రెండు చిన్న డ్రాయర్లు, మంచి డిజైనులో వుంది. కావాలంటే తీసుకువస్తాను."

"ఎంత ఖరీదులో వుందేమిటి? మరీఎక్కువ ఖరీదైతే వద్దు," అని మాణిక్యమ్మ అంది.

"అబ్బె, ఎంతో లేదండి. డెబ్బయి అయిదు రూపాయిలే. టేబిలు అయితే చాలా బాగుంది. 'డెడ్ చీఫ్'. మళ్లీ కావాలంటే ఈ ఖరీదులో దొరకదు. ఎవరో ఆఫీసరుకు కావాలంటే చేశారుట. అతనికి 'ట్రాన్స్ఫరై' వెళ్లిపోయాడు. అందునించి ఎంత వస్తే అంతే చాలు అని అమ్మేస్తూన్నారు. మీకు అక్కరలేకపోతే నేనే తీసుకుంటాను."

"అత్తయ్యా, మనమే తీసుకుందాము. ఎన్నాళ్లబట్టో మీ కుమారుడిగారితో చెప్తూన్నా చెవినేసుకోలేదు. అన్నయ్య ఇట్టే అలాగే ఇవ్వవచ్చును. —అన్నట్టు మీ అమ్మాయి రేపు ఉదయం మిమ్మల్నందర్నీ అచ్చటకు భోజనానికి రమ్మంది. మొన్న మీరంతా వచ్చినప్పుడు విజయలక్ష్మి రాలేదుగా. అందుకోరకు మీరంతా తప్పక రావాలి."

"అబ్బె ఎందుకండీ చిన్నపిల్ల ఒక్కతే బీనా ఇంతమందికి చెయ్యాలి."

"మరేం ఫరవాలేదు. నేను పది గంటలకు మోటారు తీసుకువస్తాను. అప్పటికి మీరు తయారుగా వుండండి. సాయంకాలం దాకా వుండి టేబిలు తీసుకుని వెళ్ళిపోవచ్చు. తప్పక రావాలి," అని చెప్పి రామానుజరావు రుక్మిణి ఇచ్చిన రూపాయలు జేబులో పెట్టుకుని వుడాయించాడు.

మరునాడు మాణిక్యమ్మవాళ్లు మోటారు కొరకు చూచి చూచి ఒంటి గంటదాకా కబురు కాకరకాయ లేకపోవుటచే ఇంత చారు అన్నం చేసుకుని రెండు గంటలకు కనుకొచ్చారు. ఫర్నిచరు విషయం అన్నయ్యకు బాగా తెలుసు."

"సరే అయితే. కాని మనదగ్గర డెబ్బయి రూపాయలే వున్నాయి. చేపట్టుకు ఇరవై అట్టే పెట్టి ఏభయి మీ అన్నయ్య కియ్యి" అని చెప్పి రామానుజరావుతో, "రెండు మూడు రోజులలో మా గోపాలు వస్తానని కబురు పంపేడు. మా వాడు రాగానే తతిమ్మ ఇరవై అయిదు మీకు పంపుతాలే మా రుక్మిణి సరదాపడుతోంది కాబట్టి మీరు ఆ ఇరవై అయిదు వేశి టేబిలు తెచ్చి పెట్టండి" అని మాణిక్యమ్మ అంది.

"అయ్యో, దాని కేమీ తొందర లేదు భోజనంచేశారు. విందల్లా మందైంది.

ఆ రోజు మొదలు రామానుజరావు పత్తా లేదు. డ్రెస్సింగ్ టేబిలూ లేదు. ఇచ్చిన పైకమూ వాపసు లేదు.

వేణుగోపాలరావు సర్కీటునుంచి వచ్చాక అత్తాకోడళ్లు తాము చేసిన పని అతనికి చెప్పేరు. 'బాగానే వుంది ఈ టోకు వ్యాపారం' అని అతను విసుక్కున్నాడు. తరువాత ఎన్నిసార్లు గోపాలరావు కబుర్లు పంపినా అదిగో, ఇదిగో, రేపు, ఎల్లుండి అని పంపిన మనుష్యుల్ని రామానుజరావు తిప్పేవాడు. టేబిలుకొరకు ఇచ్చిన ఏభయి కాక అద్దెసైకిళ్లకు మరి పది రూపాయలైంది. ఆఖరుకు ప్రాణం విసిగి గోపాలరావు వూరుకున్నాడు. నాటికీ నేటికీ ఆ దంపతులు మళ్లా గోపాలరావింటికి రాలేదు. రామానుజరావు ఈవిధమైన టోపీలు చాలామందికి వేశినట్లు తరువాత తెలిసింది. ★






"ఏమోయ్, మొద్దులాగ ఆరోగ్యంగా ఉన్నావే, ఏదైనా పని చేసుకోక ముష్టేమిటి?"

"తమరు సినిమాతారలాగ ఉన్నారు, కాని సంసారం చేస్తున్నారు. మీలాగే నాకూ పెద్ద ఆశలు లేవు."

* * * *

"నేను కవిత్వం రాస్తానని మీనాన్నకు తెలుసా?"

"మీరు తాగుతారనీ, జూదమాడతారనీ చెప్పటుకే ఇప్పటికి చెప్పాను. అన్నీ ఒక్కసారిగా చెప్పటం భావ్యంగా ఉంటుందా?"